క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కె.రామకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ శివాలయం ఫీడర్ పరిధిలోని కాలనీలలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు, 121 కేవీ దుర్గానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు, 11కేవీ పుష్పాగార్డెన్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11 కేవీ డెంట్ కాలేజీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11కేవీ ఆర్‌కేపురం ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు, 11కేవీ రాక్‌టౌన్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు, 11కేవీ టీఎస్ హౌసింగ్ బోర్డ్ పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 1.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు, 11కేవీ వాసవికాలనీ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11కేవీ హరిపురికాలనీ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు, 11కేవీ తట్టి అన్నారం ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు, 11కేవీ పెద్దఅంబర్‌పేట ఫీడర్ పరిధిలోని కాలనీలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లికి చెందిన శివయ్య(60) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా రాంపూర్‌కు చెందిన హరిమోహన్‌రెడ్డి భార్య ప్రథమ వర్ధంతిలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీబీ సభ్యుడు బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, రేణురెడ్డి, రాజశేఖర్, మట్ట అంజయ్య, హరిమోహన్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కలను పట్టుకుంటున్నాం

మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్

ఇబ్రహీంపట్నం: ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వీధి కుక్కలను పట్టుకుంటున్నామని మునిసిపల్ కమిషనర్ రవీంద్రసాగర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. శునకాలను పట్టుకునేందుకు ఏడబ్ల్యూఎస్(ఎనిమల్ వెల్ఫేర్ సొసైటీ) స్వతంత్ర సంస్థతో ఒప్పందం కుదిరిందని చెప్పారు. ఆ సంస్థకు చెందిన సిబ్బంది గ్రామ సింహాలను బంధించి స్టెరిలైజేషన్ సర్జరీ చేసి, యాంటి రేబిస్ వాక్సిన్ వేసిన అనంతరం వారం రోజులకు తిరిగి యాథా స్థానంలో వాటిని వదిలి పెడతారని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ఒక్కో కుక్కకు రూ.1,750 వ్యయం అవుతుందని వెల్లడించారు.

అదనపు బస్సులు తిప్పాలని వినతి

మంచాల: ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఉదయం పూట అదనపు బస్సులు నడిపించాలని మండల పరిధిలోని బండలేమూర్ గ్రామస్తులు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కోరారు. శుక్రవారం నగరంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా వారు బండలేమూర్ గ్రామానికి ఇబ్రహీంపట్నం నుంచి ఉదయం, సాయంత్రం అదనపు బస్సులు నడిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీను, యాదయ్య, సత్యం, ఐలయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

10, 11 తేదీల్లో ఉచిత వైద్య శిబిరం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురంలో ఇన్‌కమ్ టాక్స్ కాలనీ సొసైటీ ఆధ్వర్యంలో కేర్ హాస్పిటల్ సౌజన్యంతో ఈ నెల 10, 11 తేదీలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కాలనీ సొసైటీ ప్రతినిధులు రమేష్ బాబు, రాజేశ్రీ రామారావు, వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తారన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమోటా రూ.25, వంకాయ రూ.35, బెండ రూ.28, పచ్చిమిర్చి రూ.50, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.23, క్యారెట్ రూ.28, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.37, ఉల్లిగడ్డ రూ.37, గోకరకాయ రూ.28, దోసకాయ రూ.15, సొరకాయ రూ13, పొట్లకాయ రూ.15, అరటికాయ రూ.10, చిక్కుడుకాయ రూ.65, అర్వి రూ.40, మునగ రూ.35, చిలుకడ దుంప రూ.55, బీట్‌రూట్ రూ.23, కీర రూ.25, బీన్స్ రూ.40, క్యాప్సికమ్ రూ.47. ఈ ధరలు శనివారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

పరిశుభ్రత అందరి బాధ్యత



బడంగ్‌పేట్: ఇంద్రాహిల్స్ కాలనీలో మొక్క నాటుతున్న కార్పొరేటర్ దీపిక



పహాడీషరీఫ్: శ్రీరాం కాలనీలో నిల్వ నీటిని పారబోస్తున్న సిబ్బంది

కార్పొరేటర్ దీపికారెడ్డి

బడంగ్‌పేట్: పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అని కార్పొరేటర్ దీపికారెడ్డి అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 5వ డివిజన్‌లో ఇంద్రాహిల్స్ కాలనీలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బోయపల్లి దీపికాశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్క నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు విధిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. చెత్తను, వ్యర్థ పదార్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త తరలించు వాహనంలోనే వేయాలని కోరారు. రోడ్లపై ఇరువైపులా పెరిగిన కంపచెట్లను, పిచ్చిగడ్డిని శుభ్రం చేయించామన్నారు. డ్రైనేజీలు పొంగిపొర్లిన వెంటనే స్పందించి శుభ్రం చేయిస్తున్నామన్నారు. ఇప్పటికే అన్ని కాలనీలల్లో సీసీ, బీటీ రోడ్లు వేయించామన్నారు. సహకరిస్తున్న కాలనీవాసులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఈ బిక్కు నాయక్, కాలనీసభ్యులు, మహిళలున్నారు.



తుక్కుగూడ: మొక్కలు పంపిణీ చేస్తున్న చైర్మన్, కమిషనర్

మొక్కలు పంపిణీ

తుక్కుగూడ: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను శుభ్రం చేయించారు. పాడుబడిన ఇళ్లను కూల్చివేయించారు. అనంతరం ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాంటేకర్ మధు మోహన్, వైస్ చైర్మన్ భవాని వెంకట్‌రెడ్డి, కమిషనర్ బి.వెంకట్రామ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ శుక్రవారం డ్రై డే

పహాడీషరీఫ్: దోమ కాటు కారణంగా విష జ్వరాల బారిన పడకుండా ప్రతీ శుక్రవారం డ్రై డే గా పాటించాలని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలు వార్డులలో డ్రై డే ప్రాధాన్యతను వివరిస్తూ అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరి చిప్పలు, పాత టైర్లలో నిల్వ నీటిని పారబోయించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ఇళ్లలో నీటిని ఎక్కువ రోజుల పాటు నిల్వ ఉంచడంతో దోమలు వృద్ధి చెందుతాయన్నారు. ప్రతీ శుక్రవారం పాత్రలలోని నీటిని పూర్తిగా పారబోసి కొత్తగా పట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం కాలనీ కౌన్సిలర్లు ఎనగండ్ల శ్రీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్ పాల్గొన్నారు.

పట్టా ఇళ్లకు స్థలాలు చూపండి

కందుకూరు: ఇచ్చిన ఇళ్ల పట్టాలకు స్థలాలు చూపాలని సీపీఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మండల కార్యదర్శి బుడ్డీరవు శ్రీనివాస్ మాట్లాడారు. మండల కేంద్రంలో 2023లో సర్వే నంబర్ 778, 107లలో 300 వందలకు పైగా పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారన్నారు. ఇంత వరకు కబ్జా మాత్రం చూపలేదన్నారు. దీంతో పేదలు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. 2007లో ఇచ్చిన పట్టాలను బీఆర్ఎస్ మార్చి మళ్లీ ఇచ్చి కూడా 13 నెలలు దాటిందన్నారు. నేటికి అతీగతీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల సొంత ఇంటి కల నెరవేర్చేలా అధికారులు చొరవ చూపాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బుట్టి బాల్‌రాజ్, ఎ.కుమార్, గుడిసెల పోరాట సంఘం నాయకులు శేఖర్, కె.వెంకటయ్య, పెంటయ్య, కురుమయ్య, శేఖర్, గాదె సత్తయ్య, చెంచల, అరుణ, అండాలు, జంగమ్మ, యాదమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.



కందుకూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు, లబ్ధిదారులు

24 నుంచి బోనాల ఉత్సవాలు

కడ్తాల్: ఈ నెల 24నుంచి 27వ తేది వరకు నిర్వహించే బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని పోచమ్మ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. శ్రావణ శుక్రవారంను పురస్కరించుకుని శుక్రవారం ఆలయంలో అమ్మవారికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ తేదీలను ప్రకటించారు. 24న కాటమయ్య బోనాలు, 25న కుల దేవతలు బీరప్ప, పెద్దమ్మ, ఈదమ్మ, మైసమ్మ, మడేలు బోనాలు, 26న గ్రామదేవత పోచమ్మకు, 27న రేణుక ఎల్లమ్మకు బోనాలు ఎత్తనున్నట్లు పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ఉపాధ్యాయులతో బాచుపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు

కందుకూరు: మండల పరిధిలోని బాచుపల్లి ప్రభుత్వ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను శుక్రవారం మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, వాణిశ్రీ, ధనలక్ష్మీ, రాజేశ్వర్, గోపాల్‌ను సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాఠశాల బలోపేతానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. నూతనంగా వచ్చిన ప్రధానోపాధ్యాయుడు రవి మాట్లాడుతూ.. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు శ్రమిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, జంగయ్య, రమేశ్, సూర్యప్రభ, మల్లికార్జున్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మత్స్య శాఖ ఏడీగా నర్సింహారావు



ఏడీని సన్మానిస్తున్న మత్స్యపారిశ్రామిక సంఘం నాయకులు

కందుకూరు: జిల్లా మత్స్యపారిశ్రామిక శాఖ నూతన ఏడీగా బాధ్యతలు చేపట్టిన నర్సింహారావును శుక్రవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మండల అధ్యక్షుడు పూలగాజుల లింగంముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. మత్స్యకారుల సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని ఆయన్ని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు దూస వెంకటేష్‌ముదిరాజ్, ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, సన్నిళ్ల వెంకటేష్‌ముదిరాజ్, ఉదయ్‌ముదిరాజ్, ఢిల్లీ బాలకృష్ణముదిరాజ్, తేరటి శ్రవణ్‌కుమార్, నీలం శ్రీనివాస్, అంబటి కృష్ణ, జక్కుల కృష్ణ, మామిళ్ల రాజు, బుట్టి మహేందర్, బి.సుదర్శన్, రవీందర్ పాల్గొన్నారు.

మత్తుతో భవిష్యత్ చిత్తు

సీఐ భూపాల్ శ్రీధర్

చేవెళ్ల: రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ పేర్కొన్నారు. మండలంలోని ఊరేళ్ల సమీపంలో ఉన్న సాగర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్‌లో శుక్రవారం చేవెళ్ల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 'డ్రగ్స్‌కు నో' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను గురించి వివరించారు. విద్యార్థులు డ్రగ్స్ జోలికి పోవద్దని హెచ్చరించారు. మత్తు పదార్థాలు వంటివి కళాశాలలో ఎవరైనా ఉపయోగించినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు ప్రదీప్ కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఇల్లు పీకి పందిరేస్తున్నాయ్!

- నగర శివారు గ్రామాల్లో కోతుల బెడద
- పెరుగుతున్న వానర దాడులు
- పట్టించుకోని అధికారులు

అబ్దుల్లాపూర్‌మెట్: నగర శివారుల్లోని గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకు అధికమవుతోంది. గుంపులు, గుంపులుగా వానర సైన్యం ఇళ్లల్లోని చొరబడి పిల్లలు, వృద్ధులు, మహిళలపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి. ఇలా కొన్ని నెలలుగా కోతులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో సమస్య మరింత జటిలంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అబ్దుల్లాపూర్, లష్కర్‌గూడ, కవాడిపల్లి, తారామతిపేట, గౌరెల్లి గ్రామాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలు నిత్యం వానర సైన్యంతో పోరాడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు, సామగ్రిని చిందరవందరగా పడేస్తున్నాయి. కోతుల సమస్యను పరిష్కరించాలని అధికారులకు మొర పెట్టుకున్నా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



అబ్దుల్లాపూర్‌మెట్‌లోని ఓ ఇంటి వద్ద కోతుల గుంపు

"తరచూ దాడులు చేస్తున్నాయి

ఇళ్లల్లోకి చొరబడి పిల్లలు, పెద్దలపై కోతులు తరచూ దాడులు చేస్తూ గాయ పరుస్తున్నాయి. అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదు. కోతుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుండడంతో ఇంకా దాడులు ఎక్కువగా జరిగే ప్రమాదాలున్నాయి. ఇప్పటికే చాలా మంది గాయాలపాలైన సంఘటనలున్నాయి.

– శ్రీమన్నారాయణ, బాధితుడు, అబ్దుల్లాపూర్‌మెట్

డ్రగ్స్ అరికట్టడమే లక్ష్యం



కందుకూరు: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు, పాల్గొన్న ఉపాధ్యాయులు



మీర్‌పేట: మాట్లాడుతున్న డీఎస్పీ సుబ్బిరామిరెడ్డి

యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ సుబ్బిరామిరెడ్డి

మీర్‌పేట: విద్యార్థి దశలోనే డ్రగ్స్ మహమ్మారిని సమూలంగా అరికట్టడానికే అవగాహన కల్పిస్తున్నామని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ సుబ్బిరామిరెడ్డి అన్నారు. శుక్రవారం టీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో కలిసి సుబ్బిరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకై ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఎక్కడో ఓ చోట డ్రగ్స్ మహమ్మారి విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తోందన్నారు. ఇతర దేశాలు మన దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీసేందుకు అనేక మార్గాల ద్వారా డ్రగ్స్‌ను దేశంలోకి సరఫరా చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని పెట్టుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. సదస్సులో నార్కోటిక్స్ సీఐ ప్రవీణ్‌కుమార్, మీర్‌పేట సీఐ నాగరాజు ఎన్ఎస్ఎస్ ఇంచార్జి సునీత, ప్రిన్సిపాల్ డీవీ రవిశంకర్, మురళీమోహన్ పాల్గొన్నారు.

వ్యసనాలతో భవిష్యత్ అంధకారం

కందుకూరు: మండల పరిధిలోని నేదునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం డ్రగ్స్, సైబర్ క్రైంపై పోలీసులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్స్ మల్లేశ్, పావని మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే తాగుడుకు, గంజాయి, వైట్‌నర్‌కి, డ్రగ్స్‌కి బానిసలై వారి జీవితాలు, కుంటుంబాలు నాశనం కావడానికి కారణమవుతున్నాయన్నారు. వ్యసనాలకు బానిసలు కాకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పే మాటలు విని బాగా చదువుకోవాలన్నారు. ఎవరైనా వ్యసనాలకు ప్రేరేపిస్తే మాత్రం వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆడపిల్లలు జాగ్రత్తగా ఉండాలన్నారు. సెల్ ఫోన్లకు లింకులు పంపితే వాటిని ఓపెన్ చేయకుండా ఇంటిలో పెద్ద వారికి చెప్పాలన్నారు. పోకిరీల వేధింపులను నిర్లక్ష్యం చేయవద్దని, వెంటనే ఉపాధ్యాయులు లేదా తల్లిదండ్రుల దృష్టికి తీసుకువచ్చి షీ టీంకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకృష్ణ, వెంకటేశ్, కరుణాకర్, వాణిశ్రీ, గ్లోరీ, కౌసల్య, శాంతకుమారి, ఎండీ అబ్దుల్లా, డాక్టర్ ఎండీ బషీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవాలయ ఆర్చికి విద్యుత్ దీపాలంకరణ

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురంలో కుర్తాళ పీఠం శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయ ఆర్చికు దీపాలంకరణను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ.. 15 ఏళ్ల క్రితం నిర్మించిన కుర్తాల పీఠం శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయ ఆర్చితో ఆర్‌కేపురం కాలనీకి గుర్తింపు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఉపేందర్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు రామారావు, వెంకటేశ్వర్లు, ఏకే రెడ్డి, శ్రీశైలం, సంతోష్, విట్టల్ శర్మ, విప్లవ, అరుణ, హేమ పాల్గొన్నారు.

గిరిజనులు ఐక్యతతో హక్కులు సాధించుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజన సంఘం నాయకులు

దిల్‌సుఖ్‌నగర్: గిరిజనులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని రంగారెడ్డి జిల్లా గిరిజన సంఘం ఉపాధ్యక్షులు గోపీనాయక్, జగన్‌నాయక్ అన్నారు. శుక్రవారం ఆర్‌కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ బంజారా కాలనీలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. గిరిజన తెగలు ఆగస్టు 9న ప్రపంచ గిరిజన హక్కుల దినంగా జరుపుకోవాలని 1994లో ఐక్యరాజ్య సమితి తీర్మానం చేసిందని గుర్తు చేశారు. ఆర్‌కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో ఉండే ఇళ్లులేని లంబాడీ గిరిజనులకు డబుల్ బెడ్రూమ్‌లు, రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మగంత నాయక్, ముత్యాలీ, నవీన్ నాయక్, సైది బాయి, శ్రీను నాయక్, లక్ష్మి బాయి, జ్యోతి, మిలాల్, సిద్దు నాయక్ పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతితోనే సమాజ శ్రేయస్సు



భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం: మహిళా అభ్యున్నతితోనే సమాజ శ్రేయస్సు ఆధారపడి ఉందని, మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ కుటుంబాలకు ఆసరాగా నిలవాలని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ అన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని జనప్రియ హోమ్స్ కాలనీలో జీహెచ్ఎంసీ నిధులు రూ.12లక్షలతో సీనియర్ సిటిజెన్స్ భవనంపై నూతనంగా నిర్మించిన శ్రీవైష్ణవి జనప్రియ మహిళా మండలి కమ్యూనిటీహాల్‌ను శుక్రవారం వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా మండలి అధ్యక్షురాలు జ్యోతి సాయి మాట్లాడుతూ..ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సహకారంతో భవనాన్ని నిర్మించుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పీవీఎన్.రావు, వేములయ్యగౌడ్, మహిళా మండలి ప్రతినిధులు రాజేశ్వరి, రమ, పద్మావతి, మమత, భాగ్యలక్ష్మి, శశికళ, విజయలక్ష్మి, విజయకుమారి, దేవకి పాల్గొన్నారు.

కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలి

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

- డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి
- ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

కడ్తాల్: యువజన కాంగ్రెస్ కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలని, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని.. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హీరాసింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడలిలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, మాజీ కోఆప్షన్ సభ్యుడు జహంగీర్ బాబా, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ పట్టణంలోని జాతీయ రహదారిపై జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేకు కట్‌చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, కల్వకుర్తి తాలూకా అధ్యక్షుడు అనిల్, మండల మాజీ అధ్యక్షుడు మండ్లి రాములు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మానయ్య, నాయకులు వస్పుల శ్రీశైలం, ఖాదర్, విజయ్, రాఘవేందర్, కరీం, సురేశ్, రహీం, రాగ్యానాయక్, ఫిరోజ్, అభినవ్‌రెడ్డి, దళపతి, కొండల్‌రెడ్డి, ఇమ్రాన్‌బాబా, వినోద్‌కుమార్, మహేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: ఆవిర్భావ దినోత్సవంలో నాయకులు